www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం 1 జూన్ 2025
తెలుగు దినపత్రిక
సంపుటి :07 సంచిక : 06 , పేజీలు : 12 వెల:రూ.5/-






# ప్రపంచశాంతికి హిందూ ధర్మమే ఆచరణీయం

## అమెరికాలో చాటి చెప్పిన బిజేపీ జాతీయ నాయకులు పి మురళీధర్ రావు







**అమెరికా వెలుతురు జూన్ 01:**
మురళీజీ అమెరికా లో వివిధ సంస్థలు, మిత్రులు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో కొన్ని ప్రసంగాలు చేసారు. ఆ సందర్భంలో వారు దేశం లో బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి, సాధిస్తున్న అభివృద్ధి గురించి వివరాలు అడుగుతుండగా వారికి మూడు విషయాల పై సవివరంగా చెప్పడం జరిగింది. ప్రధానంగా ప్రపంచ ప్రజలు శాంతియుతంగా మనుగడ సాగించాలంటే హిందూ ధర్మం ఆచరించడమే మార్గమని, ఆపరేషన్ సింధూర్ ద్వారాచక్కని ప్రణాళిక తో త్రివిధ దళాలను సమన్వయపరుస్తూ నరేంద్ర మోడీ గారి నాయకత్వం లో భారత ప్రభుత్వం ఎలా విజయం సాధించిందో చెప్పారు. మరియు అమెరికాలో నివసిస్తున్న ప్రవాస భారతీయుల గురించిన వివిధ అంశాల గురించి ఈ రెండు ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాలు బలపడాల్సిన అంశాల గురించి చర్చించారు. అమెరికాలో ఈ కార్యక్రమాలు నిర్వహించిన సంస్థలు HSS నుండి(RSS ) సహ సంఘ్ చాలక్ మాననీయ కొప్పుల నరసింహ, అనిల్ శర్మ, అశ్విన్ రెడ్డి, కార్తీక్ రంగరాజన్, సునిల్ గౌరీశెట్టి, శ్రీనివాస్, శ్రీ రవి పులి మరియు ఇతర కార్యకర్తల ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. OF BJP USA ప్రెసిడెంట్ శ్రీ అడపా ప్రసాద్ గారి ఆధ్వర్యంలో లో వాషింగ్టన్ డీసీ, మరియు వివిధ నగరాలలో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలో శ్రీ రమేష్ కల్వల, శ్రీ కమలాకర్ నల్లాల మొదలైన కార్యకర్తలు ఈ కార్యక్రమాలు విజయవంతం కావడంలో కృషి చేశారు. కౌన్సిల్ జనరల్ ఆఫ్ ఇండియా శ్రీ సోమనాథ్ గారు మురళీజీ కి ఏర్పాటు చేసిన Let's కార్యక్రమంలో OFBJP ప్రముఖులు నీరవ్ పటేల్ మొదలైన వారు పాల్గొన్నారు. ఆ సందర్భంగా భారత- అమెరికా మైత్రి సంబంధాల గురించి చర్చించారు. అమెరికా తెలుగు అసోసియేష న్ మాజీ అధ్యక్షులు కరుణాకర్ రావు, మాజీ ఏబీవీపీ నాయకులు సత్య నారాయణ రెడ్డి, శ్రీని, నిర్మలా రెడ్డి, అశోక్, విశ్వేశ్వర్ రెడ్డి, చల్మారెడ్డి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

## ఎల్లారం పోచమ్మ అమ్మవారిని మొక్కులు చెల్లించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 01**
బెల్లంపల్లి నియోజకవర్గ, కన్నెపల్లి మండలంలోని ఎల్లారం గ్రామంలో నెలకొని ఉన్న పోచమ్మ అమ్మవారిని, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, ఆదివారం దర్శించుకుని, పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, అష్ట ఐశ్వర్యాలతో, ఉండాలని అమ్మ వారిని వేడుకున్నామనీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ఆయన ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్నెపల్లి మాజీ ఎంపీపీ మాధవరపు సృజన, నరసింగరావు దంపతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భీమిని, కన్నెపెల్లి, మండలాల అధ్యక్షులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొక్కిరాల సత్యపాల్ రావు కె, ఐ ఎన్ టి యు సి సంపూర్ణ మద్దతు.

- జనక్ ప్రసాద్.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 01**
కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం గుర్తింపు సంఘం ఎన్నికల్లో, (ఓరియంట్ సిమెంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రిజిస్టర్ నెంబర్ 21 31) తరపున పోటీ చేస్తున్న కొక్కిరాల సత్యపాల్ రావుకె, ఐఎన్టియుసి సంపూర్ణ మద్దతు ఉంటుందని, రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్, ఐ ఎన్ టి సి సెక్రెటరీ జనరల్, జనక్ ప్రసాద్, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో సత్యపాల్ రావు తండ్రి, స్వర్గీయ కొక్కిరాల రఘుపతిరావు, ఐఎన్టియుసి సంఘం తోనే విజయం సాధించారని గుర్తు చేశారు. ఐ ఎన్ టి యు సి సంఘం సత్యపాల్ రావుకు, సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని పేర్కొన్నారు.

# బిజెపికి, ఎంపీ ఈటల రాజేందర్ కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్న టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెసులో కేసిఆర్ కోవర్టు ఆయనే

## బిజెపి ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, రామారావు పవార్, పైడి రాకేష్ రెడ్డి, పాల్వాయి హరీష్ రావు

**హైదరాబాద్ వెలుతురు జూన్ 01:**
తెలంగాణ ఉద్యమనేతగా ఎంపీ ఈటల రాజేందర్ గారికి ఉన్న తిరుగులేని ఇమేజ్ ను డ్యామేజ్ చేసేందుకు టిపిసిసిచీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తనదైన కట్టుకథలతో కుట్రలు పన్నుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషన్ ముందు హాజరయ్యే విషయంలో బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ శామీర్ పేటలో ఓ ఫామ్ హౌజులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు గారితో భేటీ అయి, అక్కడి నుంచి మాజీ సీఎం కేసిఆర్ తో ఫోనులో మాట్లాడినట్టు టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నిరాధార ఆరోపణలు చేశారు. బిజెపి కున్న ప్రతిష్ట తో పాటు ఎంపీ ఈటల రాజేందర్ గారి ఇమేజ్ ను దెబ్బతీయాలనే కుట్రలో భాగంగానే టిపిసిసి చీఫ్ కట్టుకథలు అల్లారు. హరీష్ రావు గారితో ఈటల రాజేందర్ భేటీ అయ్యారంటున్న మహేష్ కుమార్ గౌడ్ వారిద్దరు శామీర్ పేటలోనే ఏ ఫామ్ హౌజులో భేటీ అయ్యారో అందుకు సంబంధించిన ఆధారాలేంటో 24 గంటల్లోగా బయటపెట్టాలి. లేదంటే అదంతా కట్టుకథే అని అంగీకరించి తన తప్పును ఒప్పుకుని క్షమాపణలు చెప్పాలని సవాల్ చేస్తున్నాం. బీసీ వర్గానికి చెందిన ఈటల రాజేందర్ అభ్యుదయవాదిగా, తెలంగాణ ఉద్యమ నేతగా, మంత్రిగా ప్రజల బాగోగుల కోసం పనిచేసి అన్నివర్గాల మన్ననలు పొందారు. తెలంగాణ సమకాలీన రాజకీయాల్లో అన్ని వర్గాల ఆదరణ పొందిన బీసీ నేతల్లో ఈటల రాజేందర్ కూడా ఒకరు. తన కెపబిలిటీ, క్రెడిబిలిటీ, క్యారెక్టరుతో సమర్ధ నేతగా నిరూపించుకున్నారు. ఇలాంటి ఇమేజ్ ఉన్న లీడరు తమ పార్టీలో లేకపోవడంతో కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈటల గారి ఇమేజ్ ను చూసి ఓర్వలేక టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అదే పనిగా ఆయన ప్రతిష్టను దెబ్బతీసే కుట్రలు పన్నుతున్నారు. గత మే నెల రెండో వారంలో కూడా ఇదే మహేష్ కుమార్ గౌడ్ తన అతి తెలివిని ప్రదర్శిస్తూ ఈటల రాజేందర్ గారిది ఏ కులం అని మూర?ంగా ప్రశ్నించి తెలంగాణ ప్రజల ముందు భంగపడ్డారు. అయినా మహేష్ కుమార్ గౌడ్ తన రాజకీయ మనుగడ కోసం అదేపనిగా ఈటల గారిని టార్గెట్ చేస్తున్నారు. కాంగ్రెసులో కేసిఆర్ గారికి అనుకూలంగా కోవర్టు రాజకీయాలు చేస్తున్నది మహేష్ కుమార్ గౌడ్ గారే అని అందరికీ తెల్సిందే. నిజామాబాదుకు చెందిన మహేష్ కుమార్ గౌడ్ 2014 లోకసభ ఎన్నికల్లో అప్పటి బీఆర్ఎస్ అభ్యర్థి కవిత గారికి పరోక్ష మద్దతు ఇచ్చారు. ఇదే విషయమై మహేష్ కుమార్ గౌడు గారిపైన అక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా ఓడిపోయిన మధు యాష్కీ గౌడ్ వారి పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు కూడా చేసారని సమాచారం. కవిత గారితో ఉన్న ఆ సఖ్యత వల్లనే ఆమెను కాంగ్రెసులోకి తీసుకుని మంత్రి పదవి ఇవ్వాలని మహేష్ గౌడ్ గారు వారి పార్టీ హైకమాండ్ వద్ద లాబీయింగ్ చేస్తున్నారు. బిజెపిలో బీఆర్ఎస్ విలీనంపై కసరత్తు జరిగిందంటూ కవిత నిరాధార వ్యాఖ్యలు చేయడమే కాకుండా, ఆ అంశంపై బిజెపిని విమర్శించాలంటూ ఇచ్చిన సూచన మేరకు మహేష్ కుమార్ గౌడ్ గారు దురుద్దేశ పూరితంగా ఎంపీ ఈటల గారిని, బిజెపిని టార్గెట్ చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అప్పటి సీఎం కేసిఆర్ ఓ కార్పోరేషన్ ను ఏర్పాటు చేసి, దాని ద్వారా అప్పులు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులను సమకూర్చుకున్నారు. అందులో అప్పటి ఆర్థిక మంత్రిగా ఈటల రాజేందర్ గారికి ఎలాంటి ప్రమేయం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై ప్రతిపక్షంలో ఉండగా సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ ... ఇపుడు అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరవుతున్నా ఇంకా ఎందుకుని సిబిఐ విచారణ కోరడం లేదు. బీఆర్ఎస్ హయంలో జరిగిన అవినీతి, అక్రమాలపై సిబిఐ విచారణ కోరకుండా కాంగ్రెస్ సర్కారు గులాబీ పార్టీతో మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలు చేస్తోంది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిని, అక్రమాలను వెలికితీసే చిత్తశుద్ధి కాంగ్రెస్ సర్కారుకు ఉంటే తక్షణమే కాళేశ్వరం, మిషన్ భగీరథ, ధరణి పోర్టల్, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, ఈ-కార్ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై సిబిఐ విచారణ కోరాలి.

# ఎంపి వద్దిరాజుకు వందనం.!

- రూ.6 లక్షల భీంరావు కాంస్య విగ్రహం వితరణ..
- ఇనుగుర్తిలో స్టాచ్యు ఆవిష్కరణకు సర్వంసిద్ధం..



**ఇనుగుర్తి వెలుతురు జూన్ 01:**
అస్పృశ్యతపై శంఖారావం పూరించి,భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి,ప్రపంచానికి దార్శనికునిగా నిలిచిన అపర మేధావి,భారతరత్న అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని వితరణ చేసిన ఎంపి రవిచంద్రకు నమామి. మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని గత బాబాసాహెబ్ విగ్రహానికి పగుళ్లు ఏర్పడడంతో ఇనుగుర్తి పట్టణానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం భీంరావు కొత్త స్టాచ్యు ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు.ఈ మేరకు ఇనుగుర్తి ముద్దుబిడ్డ, గాయత్రి గ్రానైట్స్ గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత, ఎంపీ(రాజ్యసభ సభ్యులు) వద్దిరాజు రవిచంద్రను కలిసి రాజ్యాంగ నిర్మాత విగ్రహం ఏర్పాటుకు అభ్యర్థించారు.ఎన్నో నూతన ఆలయాలను నిర్మించి, మరెన్నో పునః నిర్మాణం చేసి,ఎంతోమంది పేదలకు ఆపన్న హస్తం అందించి, ఎందరో జీవితాలను నిలబెట్టిన దాన గుణశీల మహోన్నత వ్యక్తి రవిచంద్ర వెంటనే ఒప్పుకున్నారు.రూ. 6 లక్షల విలువ గల సర్వాంగ సుందర తేజోవిరజిత మైన కాంస్య విగ్రహాన్ని బహుకరణ చేశారు.దీంతో రవిచంద్ర కు అంబేద్కర్ పై గల అపార గౌరవం,దళిత బడుగు బలహీన వర్గా ల పై ప్రేమ మరోసారి తేటతెల్లమైంది.అంబేద్కర్ యువజన సంఘంతో పాటు,అన్ని వర్గాల వారు,పార్టీలకతీతంగా ఇనుగుర్తి పట్టణవాసులు, మండల ప్రజల లో హర్షాతిరేకాలు వ్యక్తమవు తున్నాయి.

**అంబేద్కర్ స్టాచ్యు ఆవిష్కరణకు సర్వం సిద్ధం..**
సమ సమాజ నిర్మాణానికి పాటుపడ్డ డా.భీంరావు అంబేద్కర్ విగ్రహావిష్కరణ రేపు (జూన్ 3 బుధవారం) జరగనుంది. ఇందుకోసం ఇనుగుర్తి పెద్ద బస్టాండు ముస్తాబయింది. దీనికి ఎంపీ రవిచంద్రతోపాటు, ఆయన సోదరులు టిఆర్ఎస్ రాష్ట్ర నేత వద్దిరాజు కిషన్, పెద్దిరాజు దేవేందర్ వెంకన్న లాతోపాటు కుటుంబ సభ్యులను, స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ తో పాటు వివిధ పార్టీల మాజీ ప్రజా ప్రతినిధులను అతిరథ మహారతులను పలువురు అధికారులను అంబేద్కర్ యువజన సంఘం ఆహ్వానించినట్లు తెలిపింది. కాగా ప్రతిమ ఆవిష్కరణ రోజైన బుధవారం పట్టణంలో పండుగ వాతావరణం నెలకొన నుంది.



# విద్యార్థులు ప్రపంచ స్థాయి విజ్ఞానాన్ని సంపాదించాలి.

## బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 01**
బెల్లంపల్లి నియోజకవర్గంలోని చదువుకునే విద్యార్థులు, ప్రపంచ విజ్ఞానాన్ని సంపాదించాలని, అటువంటి వారికి తన చేయూత ఎల్లప్పుడూ ఉంటుందని, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన, తీగల శ్రీనివాస్ రావు, సుజాత ల కుమారుడు, ఆశ్రిత్, జాతీయస్థాయిలో జేఈఈ ఎంట్రెన్స్ ద్వారా మంచి ర్యాంకు సాధించి సెంట్రల్ యూనివర్సిటీలో ప్రవేశం పొంది విద్యను అభ్యసిస్తున్న తీగల అశ్రిత్, ను శాలువాతో సన్మానించి లాప్టాప్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడే విదంగా చదువులో ముందుకు వెళ్లాలని, ఉన్నత విద్య ద్వారానే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, తీగల ఆశ్రిత్, భవిష్యత్ లో గొప్ప స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఉన్నత విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో వారికి ల్యాప్ టాప్ లను అందిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్ డి ఓ హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ కాసిపెట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్,ప్రధాన కార్యదర్శి మైదం రమేష్, నాయకులు మెరుగు శ్రీనివాస్, విద్యార్థి తండ్రి తీగల శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం రోజున మన ప్రియతమ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ రక్తదానం చేయడం జరిగింది, చండూరు మున్సిపాలిటీ యువకులకు ఆదర్శంగా మొదట అద్భుతనం చేసి ప్రోత్సాహం కల్పించడం జరిగింది.
చండూరు వెలుతురు జూన్ 01:

# చండూరులో ఘనంగా రాజగోపాల్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు



**చండూరు వెలుతురు జూన్ 01:**
చండూరు మండలం అధ్యక్షులు కోరిమి ఓంకారం మరియు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది ఇట్టికార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్ రెడ్డి, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ధోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శుజావుద్దీన్, పల్లె వెంకన్న,ట్రస్మ అధ్యక్షులు కోడి శ్రీనివాసులు మాజీ సర్పంచ్ కావలి ఆంజనేయులు,కోడి గిరిబాబు , కల్మికొండ జనార్ధన్, నల్లగంటి మల్లేశం, అబ్బనబోయినలింగయ్య, బూతరాజు ఆంజనేయులు, మేకల వెంకన్న , రాములు, లక్ష్మణ్, ,సైదులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు, గండు వెంకట్ గౌడ్ , రామ్మూర్తి, బొమ్మర యాదయ్య, కల్లెట్ల మారయ్య, ఎలక్షన్, జాన్ రెడ్డి,భీమనపల్లి శేఖర్, పున్నా ధర్మేందర్, కట్ట బిక్షం, కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పుల్లారెడ్డి, మేకల సాగర్ రెడ్డి, మహిళా నాయకులు పందిరి రాధ,కారింగు పల్లవి తదితరులు పాల్గొన్నారు

# చిన్నారుల ను ఆశీర్వదించిన సమ్మి గౌడ్ చిలువేరు



**కేసముద్రం వెలుతురు జూన్ 01:**
కేసముద్రం మున్సిపాలిటీ కిష్టాపురం కాలనీకి చెందిన గొల్లమందల జ్యోతి-విజయ్ దంపతుల కుమార్తె లు కవల పిల్లలు మనస్విని,మనస్విత ల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ, చిన్నారి ధరన్ తేజ్ పంచ కట్టు వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి నూతన పట్టు వస్త్రాలు బహూకరించి చిన్నారులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారికి మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆశీర్వదించారు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి లక్ష్మణ్, జల్లంపల్లి శ్రీనివాస్, గుండె యాకన్న, జల్లంపల్లి శ్రీను, కొండేటి కళాధర్, తేళ్ళకాంత, కొంగరి కరుణ,పందుల ఎల్లమ్మ, వల్లందాస్ సంధ్య, కొండేటి ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
ఆదివారం 1 జూన్ 2025
సంపుటి :07 సంచిక : 06 , పేజీలు : 12 వెల:రూ. 5/-

## పోలీస్ సేవా పతకాలు ప్రకటించిన ప్రభుత్వం..




**హైదరాబాద్ వెలుతురు జూన్ 01:**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ సర్వీస్ పతకాలను ప్రకటించింది. ఈ మేరకు హోం శాఖ ప్రత్యేక



## ఈ నెల ఐదో తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం

**హైదరాబాద్ వెలుతురు జూన్ 01:**
ఈ నెల 5 న కేబినెట్ సమావేశం నిర్వహించి కీలక అంశాలను చర్చించాలని మంత్రుల సమావేశంలో నిర్ణయించారు. ఇవాళ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## నేటి నుంచి అన్నిసబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

- "స్లాట్" తో పెరిగిన రిజిస్ట్రేషన్లు
- రిజిస్ట్రేషన్ సేవల్లో ఎఐతో వాట్సప్ చాట్‌బాట్ మేధా
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ వెలుతురు జూన్ 01:**
రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తోపాటు కృత్రిమ మేధ ( ఎఐ) సేవలను ఉపయోగించుకొని ప్రజలకు మరింత సులువైన సమర్ధవంతమైన సేవలను అందించబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.రాష్ట్ర వ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను ఇప్పటివరకు ప్రయోగాత్మకంగా రెండు విడతల్లో 47 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలుచేయగా తాజాగా జూన్ 2వ తేదీ నుంచి మిగిలిన 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం నాడు స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ అధికారులతో మంత్రిగారు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఆస్తుల క్రయ విక్రయదారులకు సమయం ఆదా అయ్యేలా పారదర్శకంగా అవినీతి రహితంగా మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానం వల్ల తాము అనుకున్న విధంగానే సత్ఫలితాలు వచ్చాయని, 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. మొదటి దశలో 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఏప్రిల్ 10 నుంచి ఇప్పటివరకు 30,592 డాక్యుమెంట్లు , రెండో దశలో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మే 12 నుంచి ఇప్పటివరకు 14,099 డాక్యుమెంట్లు మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయని, స్లాట్ బుకింగ్ వల్ల మూడు వేల డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు, మనోభీష్టం మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొని అమలుచేస్తుందన్నారు. అంతిమంగా ప్రజలకు సంతృప్తికర సేవలు అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ ( ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ –ఎఐ) అనుసంధానంతో కూడిన చాట్‌బాట్ – మేధ 82476 23578 వాట్సాప్ నెంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చామని మంత్రి వెల్లడించారు. ఈ నూతన ప్రక్రియ వల్ల రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి కలిగే సందేహాలు నివృత్తి అవుతాయని అంతేగాకుండా రిజిస్ట్రేషన్ ఆఫీస్ లొకేషన్, స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు, సమయం అందుబాటు వంటి సమాచారం

## రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

- మంత్రి పొన్నం ప్రభాకర్.



**హైదరాబాద్ వెలుతురు జూన్ 01:**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారుతుందని అభివృద్ధి , సంక్షేమం రెండు జోడెద్దుల పరిగెడుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా నీళ్లు, నిధులు, నియామకాల ఆకాంక్షలను నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని నిరుద్యోగులకు పెద్ద పీఠ వేస్తూ ప్రభుత్వ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకూ 65 వేల కి పైగా ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఆకాంక్షలకు అనుగుణంగా వారి ఆశయాలను నెరవేరుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తమ ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ విద్యా, వైద్యం, పారిశ్రామిక రంగం, సంక్షేమం, అభివృద్ధి అన్ని రంగాల్లో తెలంగాణ అమరవీరుల ఆశయాలను నెరవేరుస్తూ తల్లి సోనియా గాంధీ ఇచ్చిన ప్రత్యేక రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం అందించిన సహకారానికి కృతజ్ఞతలు

- హైదరాబాద్ అనుభవం నా జీవితంలో మరపురానిది
- అవకాశం వస్తే మళ్ళీ హైదరాబాద్ వస్తా



## మిస్ ఇంగ్లండ్ ఆరోపణలతో రాష్ట్రానికి చెడ్డపేరొచ్చింది - హరీశ్ రావు

- సిద్దిపేట జిల్లా తీగుల్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన హరీశ్‌రావు
- అందాల పోటీలకు రూ.200 కోట్లు ఖర్చు చేశారంటూ ప్రభుత్వంపై విమర్శ
- తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన హరీశ్
- కేసీఆర్ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ఆపేస్తారా అని ప్రశ్న
- సీఎం రేవంత్ రెడ్డి దేవుడిపై ఒట్టేసి మాట తప్పారని ఆరోపణ

**హైదరాబాద్ వెలుతురు జూన్ 01:**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపడుతున్న కార్యక్రమాలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన తెలుగుతల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన హరీశ్‌రావు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శల వర్షం కురిపించారు.





## అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా శ్రీ మహాశక్తి దేవాలయ పంచాదశ వార్షికోత్సవ వేడుకలు...

- వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్.
- సనాతన ధర్మం ఒక సమగ్రమైన జీవన విధానం.. శాశ్వతమైన ధర్మం...
- హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి

## రష్యాపై ఎన్నడూ లేనంత భీకర దాడులు చేసిన ఉక్రెయిన్... భారీ విధ్వంసం!

- రష్యాపై ఉక్రెయిన్ భారీ స్థాయిలో డ్రోన్ దాడులు
- సైబీరియాతో పాటు అనేక రష్యా వైమానిక స్థావరాలే లక్ష్యం
- 40కి పైగా రష్యా విమానాలు ధ్వంసమయ్యాయని ఉక్రెయిన్ మీడియా వెల్లడి
- "స్పైడర్ వెబ్" పేరుతో రహస్యంగా దాడికి ప్రణాళిక
- ఇస్తాంబుల్‌లో సోమవారం ఇరు దేశాల మధ్య కీలక చర్చలు
- సైబీరియాలోని సైనిక స్థావరంపై దాడిని ధృవీకరించిన రష్యా



## కూటమి పాలనకు ఏడాది
### దీపావళి - సంక్రాంతిలా వేడుకలు జనసేన పిలుపు


**అమరావతి, వెలుతురు జూన్ 01:**
ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి పాలనకి ఏడాది పూర్తవడంతో జనసేన కీలక నిర్ణయం తీసుకుంది.. ఈ నెల 4వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు నిర్వహించనుంది. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఏర్పడ్డ ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన ఏడాది ఉత్సవాలు చేస్తోంది జనసేన. సుపరిపాలన ప్రారంభమై ఏడాది.. పీడ విరగడై ఏడాది అంటూ, ఈ నెల 4వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పండుగలా జరుపుకోవాలని జనసేన నిర్ణయించింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపుతో జనసేన కూటమి ప్రభుత్వానికి ఏడాది ఉత్సవాలు నిర్వహిస్తోంది. జనసేన నేతలు, శ్రేణులు తమ వాకిళ్లను రంగవల్లులతో అలంకరించాలనీ, ముగ్గుల పోటీలు నిర్వహించాలనీ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి దిశానిర్దేశం అందింది. దీంతోపాటు సాయంత్రం దీపావళి తరహాలో దీపాలు వెలిగించి, టపాకాయలు కాల్చాలని సూచించారు. ఈ వేడుకలన్నింటినీ సోషల్ మీడియాలో పోస్టులు రూపంలో ప్రదర్శించాలని పార్టీ కోరుతోంది. ఈ సందర్భంగా డిజిటల్ క్యాంపెయిన్‌కి కూడా జనసేన శ్రేణులు సిద్ధమవుతున్నాయి.



## మరోసారి కరోనా కలకలం... డబ్ల్యూహెచ్‌ఓ స్పందన

- ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8.1 సబ్ వేరియంట్లను పర్యవేక్షణలో ఉంచిన డబ్ల్యూహెచ్ఓ
- కొత్త వేరియంట్ల తీవ్రత తక్కువేనని, ఆందోళన వద్దని ఐసీఎంఆర్ వెల్లడి
- అప్రమత్తత, సర్వసన్నద్ధత అవసరమని నిపుణుల సూచన
- భారత్ లోనూ మళ్ళీ కరోనా వైరస్ వ్యాప్తి పెరుగుదల
- జూన్ 1 ఉదయం నాటికి దేశవ్యాప్తంగా 3,758 క్రియాశీల కేసులు

**హైదరాబాద్ వెలుతురు జూన్ 01:**
ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ వ్యాప్తి మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఇటీవల స్పందించింది. ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8.1 సబ్ వేరియంట్లను 'పర్యవేక్షణలో ఉన్న వేరియంట్లు'గా వర్గీకరించినట్లు డబ్ల్యూహెచ్ఓ మే 23న ఒక ప్రకటనలో పేర్కొంది. పలు దేశాల్లో వేగంగా వ్యాప్తి చెందుతున్న ఎన్‌బీ.1.8.1 వేరియంట్ కారణంగా ఇన్ఫెక్షన్లు, ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య ఏకకాలంలో పెరుగుతున్నప్పటికీ, ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఇతర వేరియంట్లతో పోలిస్తే ఇది తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తుందనడానికి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. ఇప్పటికే ఆమోదం పొందిన కొవిడ్ వ్యాక్సిన్లు ఈ కొత్త వేరియంట్ లక్షణాలను, ప్రభావాన్ని తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తాయని భావిస్తున్నట్లు డబ్ల్యూహెచ్ఓ తెలిపింది.



ఐసీఎంఆర్ అంచనాలు.. అప్రమత్తత అవసరం
మరోవైపు, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) వెల్లడించిన సమాచారం ప్రకారం, దేశంలోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాల్లో జరిపిన జీనోమ్

వెలుతురు

(మొదటి పేజీ తరువాయి..)

# ఈ నెల ఐదో తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం

సమావేశమయ్యారు. రాష్ట్ర అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ సదస్సులు, వాన కాలం పంటల సాగు సన్నద్ధత, రాజీవ్ యువ వికాసం అంశాలపై మంత్రులు అందించిన నివేదికపై సమావేశంలో చర్చించారు. మే 29, 30 తేదీలలో జిల్లాల్లో పర్యటించిన మంత్రులు ఈ నాలుగు అంశాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించారు. అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లతో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తుది జాబితాలు, రెవిన్యూ సదస్సుల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లాల వారీగా తయారు చేసిన నివేదికలపై సమావేశంలో వివరించారు. రాజీవ్ యువ వికాసానికి ఊహించినదానికంటే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని, అనర్హులకు యువ వికాసం అందకుండా చూడాలని పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద సంఖ్యలో వచ్చిన దరఖాస్తుల స్క్రీనింగ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి పరిశీలన తరువాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని నిర్ణయించారు. మరింత లోతుగా విశ్లేషించి లబ్ధి దారులను గుర్తించాలని నిర్ణయించాలన్నారు. ఒక్క అనర్హుడికి కూడా రాజీవ్ యువ వికాసం ద్వారా లబ్ధి చేకూరవద్దన్నారు. ఈ అంశంపై కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన కమిటీకి సంబంధించి అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇప్పటికే నివేదిక అందించారు. ఆ నివేదికపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు వివరించారు. దీనిపై కేబినెట్ లో చర్చించి సమస్యల పరిష్కారంపై ఎలా ముందుకెళ్లాలో నిర్ణయం తీసుకోనున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంత్రులు అభినందించారు.

## పోలీస్ సేవా పతకాలు ప్రకటించిన ప్రభుత్వం..

ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ విభాగాలలో వారి సేవలకు గాను అధికారులకు ఈ పతకాలను ప్రదానం చేశారు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న గ్రేహౌండ్స్ యూనిట్‌లోని తొమ్మిది మందికి శౌర్య పతకం, 16 మందికి మహోన్నత సేవా పతకం, 92 మందికి ఉత్తమ సేవా పతకం, 47 మందికి కఠిన సేవా పతకం, 461 మందికి సాధారణ సేవా పతకం లభించాయి. అవినీతి నిరోధక శాఖలో ఒకరికి మహోన్నత సేవా పతకం, నలుగురికి ఉత్తమ సేవా పతకం, 17 మందికి సేవా పతకాలు లభించాయి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో ఒకరికి ఉత్తమ సేవా పతకం, మరో ఐదుగురికి సాధారణ సేవా పతకాలు లభించాయి. డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసులో ఇద్దరికి శౌర్య పతకం, ఒకరికి మహోన్నత సేవా పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా పతకం, 14 మందికి సాధారణ సేవా పతకం లభించింది. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ విభాగంలో ఒకరికి మహోన్నత సేవా పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా పతకం, 15 మందికి సాధారణ సేవా పతకాలు లభించాయి.

# తెలంగాణ ప్రభుత్వం అందించిన సహకారానికి కృతజ్ఞతలు

**హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు మిస్ వరల్డ్ 2025 విజేత ఒపల్ సూచత (థాయిలాండ్). హైదరాబాద్ హోటల్ ట్రిడెంట్ లో ఆమె మాట్లాడుతూ మిస్ వరల్డ్ నిర్వహనకు ప్రభుత్వం అందించిన సపోర్ట్ కి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ ఎంతో అందమైన నగరం. ఇక్కడి ప్రజలు ఎంతో స్నేహపూర్వకంగా ఉన్నారు. ఇంత అద్భుతమైన అనుభవం పొందడం నా జీవితంలో మరపురాని మధుర జ్ఞాపకం, అని ఆమె అన్నారు.

థాయిలాండ్‌కు ఇది మొట్టమొదటి మిస్ వరల్డ్ క్రోన్ అని ఈ క్రౌన్ గెలుచుకోవడం నాకు గర్వకారణం మాత్రమే కాక, ఒక పెద్ద బాధ్యతగా భావిస్తున్నాను అని ఆమె తెలిపారు. నా దేశ ప్రజలతో పాటు, హైదరాబాద్‌లో మా కోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికి రుణపడి ఉంటాను," అని ఆమె చెప్పారు. క్రోన్ ప్రకటంచిన క్షణం ఎంతో భావోద్వేగానికి లోనయ్యానని ఆమె చెప్పారు. లక్ష్యం నిర్ధారించుకొని కష్టపడితే తప్పకుండ విజయం సాధిస్తారని ఆమె అన్నారు. ఇది నా ఒక్క దాని గెలుపు కాదని ప్రతి కంటెస్టెంట్ అదేవిధంగా వారి పర్పస్ గెలుపు అని ఆమె తన గెలుపును అభివర్ణించారు.

బ్యూటీ విత్ పర్పస్ – సేవా కార్యక్రమాలను ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తా

నేను గత మూడేళ్లుగా థాయిలాండ్లో బ్రెస్ట్ కాన్సర్ అవగాహనపై పని చేస్తూ ఫండ్ రైసింగ్ చేస్తున్నాని అన్నారు. ఇక పై తన పర్పస్ ప్రాజెక్ట్ తో పాటు ఇతర కంటెస్టెంట్స్ పర్పస్ ప్రాజెక్ట్స్ పై మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కృషి చేస్తానని అదే మహిళా సాధికారత, సమస్యలపై పనిచేస్తానన్నారు. తన సేవకార్యక్రమాలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించునున్నట్లు ఆమె పేరక్కొన్నారు.

సంప్రదాయానికి ప్రతిరూపం తెలంగాణ

తెలంగాణ ప్రజల ఆతిథ్యం మార్వలేనిదని, వారు చూపించిన ప్రేమ అభిమానం ఎప్పటికి మదిలో నిలిచిపోతాయాన్నారు. ఇక్కడి కలలు, సంప్రదాయాలు, డాన్స్, మ్యూజిక్ ఎంతో ఆకట్టుకున్నాయని అన్నారు. రామప్ప, చార్మినార్ నిర్మాణం విస్తుపోయేలా చేసిందని ఇది కళా వైభవానికి నిలువెత్తు నిదర్శనం అని ఆమె అన్నారు. అదే విధంగా రామోజీ ఫిల్మ్ సిటీ ఎంతో బాగుందని బాహుబలి సెట్ నచ్చిందని అన్నారు. ఇక్కడ మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన '%యాష్ట్రవ ౨ముఎం%' గొప్ప ఆవిష్కరణ. మహిళలు విద్య, వైద్య, ఐటీ, మొదలైన రంగాల్లో ఆవిష్కరణలు అభినందనీయం అన్నారు.

హైదరాబాద్ అనుభవం జీవితాంతం గుర్తుండే జ్ఞాపకం

"హైదరాబాద్‌లో గడిపిన ప్రతి క్షణం తనకు మాత్రమే కాదు, తన తోటి కంటెస్టెంట్స్‌కు కూడా మరచిపోలేని అనుభవం అన్నారు. అవకాశమిస్తే మళ్లీ హైదరాబాద్ తప్పకుండ వస్తానని మిస్ వరల్డ్ ఒపల్ సూచత అన్నారు.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు

ఎయిర్‌పోర్ట్‌లో దిగిన క్షణం నుంచే ప్రభుత్వం అందించిన హాస్పిటాలిటీ అద్భుతంగా ఉంది. పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది ఎంతో శ్రమించారాని వారికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇంత పెద్ద ఈవెంట్‌ను నిర్వహించిన తీరు అందించిన సహకారం చిరస్మరణీయమన్నారు. మిస్ వరల్డ్ తరఫున, థాయిలాండ్ తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అని ఒపల్ సూచత చెప్పారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారును మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 01**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొనేందుకు జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని సింగరేణి అతిథి గృహానికి విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్, పౌర సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావును జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పౌరసంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, తహశీల్దార్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి అన్నిసబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

లభిస్తుందన్నారు. గిఫ్ట్ డీడ్, సేల్ డీడ్ పై రిజిస్ట్రేషన్ ఛార్జీలు మార్కెట్ ధరలు తదితర అన్ని అంశాలపై ఈ ఎఐ చాట్‌బాట్ – మేధ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చున్నారు. అక్రమాలకు చెక్ పెట్టేలా లే అవుట్‌లలో డబుల్ రిజిస్ట్రేషన్ జరగకుండా, రిజిస్ట్రేషన్ పూర్తయిన వాటి వివరాలు, పూర్తి కాని వాటి వివరాలు ఇటు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటు బిల్డర్ లేదా డవలపర్ దగ్గర వివరాలు ఉండేలా డవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్ ను త్వరలో తీసుకువస్తామని లిపారు. ఈ మ్యాడుల్ లో రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు రెడ్ కలర్ లో కనిపిస్తాయి. స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో పని భారం అధికంగా ఉన్న పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, ఇబ్రహీం పట్నం , సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తోపాటు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు.ఉదయం 10.30 గంటల నుంచి లంచ్ సమయాన్ని మినహాయించి సాయింత్రం 5 గంటల వరకూ స్లాట్ బుక్ చేసుకోవచ్చునని ప్రతి కార్యాలయంలో రోజుకు 48 స్లాట్‌లు బుక్ అవుతాయన్నారు.స్లాట్ బుకింగ్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్లాట్ బుకింగ్‌తోపాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్–ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మక అమలు చేస్తున్నామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని వెల్లడించారు.

# రష్యాపై ఎన్నడూ లేనంత భీకర దాడులు చేసిన ఉక్రెయిన్... భారీ విధ్వంసం!

రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. నేడు రష్యాపై ఉక్రెయిన్ మునుపెన్నడూ లేనివిధంగా అత్యంత భారీ స్థాయిలో డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ దాడుల తీవ్రత ఎంతగా ఉందంటే, ఉక్రెయిన్ సరిహద్దుకు వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న తూర్పు సైబీరియాలోని కీలక వైమానిక స్థావరం కూడా దద్దరిల్లింది. ఇరు దేశాల మధ్య రేపు (జూన్ 2) ఇస్తాంబుల్‌లో కీలక శాంతి చర్చలు జరగనున్న తరుణంలో ఈ పరిణామం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. 'ఆపరేషన్ స్పైడర్ వెబ్' (పవుటినా) అనే సంకేతనామంతో ఉక్రెయిన్ భద్రతా విభాగం (ఎస్‌బీయూ) అత్యంత రహస్యంగా, ఏడాది పాటు ప్రణాళిక రచించి ఈ మెగా ఆపరేషన్‌ను అమలు చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో భాగంగా బెలాయా (తూర్పు సైబీరియా), ఫిన్‌లాండ్ సమీపంలోని ఆర్కిటిక్‌లోని ఒలెన్యా, మాస్కోకు సమీపంలో ఉన్న ఇవనోవో, డ్యాగిలెవో వంటి పలు కీలక రష్యా వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఉక్రెయిన్ వర్గాలు వెల్లడించాయి. ఈ దాడుల్లో సుమారు 40కి పైగా రష్యా విమానాలు ధ్వంసమయ్యాయని, వీటిలో అత్యాధునిక టీయూ–95, టీయూ–22ఎం3 బాంబర్లు, ఒక ఏ–50 నిఘా విమానం కూడా ఉన్నాయని ఉక్రెయిన్ మీడియా వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. ఒకవేళ ఈ వార్తలు నిజమైతే, యుద్ధంలో ఉక్రెయిన్ జరిపిన అత్యంత విధ్వంసకర డ్రోన్ దాడిగా ఇది చరిత్రలో నిలిచిపోతుంది, మాస్కోకు ఇది గణనీయమైన ఎదురుదెబ్బ అవుతుందని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. సైబీరియాలోని ఇర్కుట్స్క్ ప్రాంతంలోని స్రెద్ని గ్రామంలో తమ సైనిక స్థావరంపై డ్రోన్ దాడి జరిగిన విషయాన్ని ఆ ప్రాంత రష్యా గవర్నర్ స్వయంగా ధృవీకరించడం గమనార్హం. యుద్ధ క్షేత్రాలకు అత్యంత దూరంలో, రష్యా భూభాగంలోకి చొచ్చుకెళ్లి మరీ శత్రువుల బాంబర్లను ధ్వంసం చేయడమే లక్ష్యంగా ఈ దాడి జరిగిందని తెలుస్తోంది. సరకు రవాణా ట్రక్కులపై అమర్చిన మొబైల్ చెక్క షెడ్లలో డ్రోన్‌లను దాచిపెట్టి, నిర్ణీత సమయాల్లో ట్రక్కుల పైకప్పులను రిమోట్‌గా తెరిచి, డ్రోన్‌లను ప్రయోగించినట్లు సమాచారం. రష్యా వద్ద ఉన్నంత విస్తృతమైన క్షిపణి నిల్వలు లేని ఉక్రెయిన్, వ్యూహాత్మకంగా డ్రోన్లనే ప్రధాన ఆయుధంగా మలుచుకుంటోంది. ఇదిలా ఉండగా, రేపు ఇస్తాంబుల్‌లో ఇరు దేశాల మధ్య కీలక చర్చలు జరగాల్సి ఉంది. ఈ చర్చల్లో తమ ప్రతినిధి బృందం పాల్గొంటుందని, సంపూర్ణ కాల్పుల విరమణ, ఖైదీలు మరియు అపహరణకు గురైన పిల్లల విడుదల తమ ప్రధాన ప్రాధాన్యతలని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ స్పష్టం చేశారు. అయితే, ఈ పెను డ్రోన్ దాడుల నేపథ్యంలో ఇస్తాంబుల్ చర్చల భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ దాడులకు రష్యా ప్రతిస్పందన ఎలా ఉంటుందనేది సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా శ్రీ మహాశక్తి దేవాలయ పంచాదశ వార్షికోత్సవ వేడుకలు...

**కరీంనగర్ వెలుతురు జూన్ 01:**

కరీంనగర్ పట్టణంలోని మహిమాన్విత శ్రీ మహాశక్తి దేవాలయ పంచాదశ (15 వ) వార్షికోత్సవ వేడుకలు ఆదివారం రోజున కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా జరిగాయి. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ వార్షికోత్సవ పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ భారతి స్వామి వారి కరకమలములచే ఉదయం శ్రీలక్ష్మీ గణపతి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు పంచామృతాభిషేకం చేయగా, అర్చకులు స్వస్తి పుణ్య హవచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతో భద్ర మండలం, లక్ష్మీ గణపతి హోమము, రుద్ర సహిత చండీ హోమము, పూర్ణాహుతి, మంత్రపుష్పం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలకు హాజరైన సమస్త భక్తులను ఉద్దేశించి జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి మాట్లాడుతూ, సనాతన ధర్మం ఒక సమగ్రమైన జీవన విధానమని, దీనిలో సత్యం, ధర్మం , సేవ, త్యాగం, ప్రేమ వంటి సద్గుణాలు ఉన్నాయని, ఈ ధర్మాన్ని ఆచరించడం



ద్వారా , మనం మంచి జీవితాన్ని గడపగలుగుతామని, సమాజానికి ఉపయోగపడతామని శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి అన్నారు. సనాతన ధర్మమే శాశ్వతమైన ధర్మమన్నారు. సనాతన ధర్మాన్ని ఆచరించడం అంటే మనం ప్రతిరోజు సద్గుణాలను మన జీవితంలోకి తీసుకురావడం లాంటిదన్నారు. మనం సత్యం మాట్లాడాలి, ధర్మం పాటించాలి, సమాజానికి సేవ చేయాలి, త్యాగం చేయాలి, ప్రేమతో ఉండాలన్నారు. సనాతన ధర్మం గొప్పతనం ఏమిటంటే అది ఒక శాశ్వతమైన సత్యాన్ని ప్రతిబింబించే ధర్మమన్నారు. సనాతన ధర్మం అన్ని మతాలు, సాంప్రదాయాల కంటే గొప్పదని పేర్కొన్నారు. సనాతన ధర్మం కేవలం నమ్మకం కాదు ఒక జీవన విధానం అని తెలిపారు. నేటితరం తల్లిదండ్రులను గౌరవించాలని, దేవాలయాలను సందర్శించాలని, సన్మార్గంలో నడవాలని, ధర్మాన్ని రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మాజీ మేయర్ వై. సునీల్ రావు, మాజీ కార్పొరేటర్ బండ సుమ, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## మిస్ ఇంగ్లండ్ ఆరోపణలతో రాష్టానికి చెడ్డపేరొచ్చిందిద

అందాల పోటీలతో రాష్ట్రానికి చెడ్డపేరు

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన అందాల పోటీలపై హరీశ్‌రావు మండిపడ్డారు. "అందాల పోటీల కోసం ఏకంగా రూ.200 కోట్లు ఖర్చు చేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న మిస్ ఇంగ్లండ్, ఒకరు తనతో అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించడం చూశాం. కేవలం విందులు, వినోదాల కోసమే ఈ పోటీలు నిర్వహించారు తప్ప, దీనివల్ల రాష్ట్రానికి చెడ్డపేరు రావడం మినహా మరే ప్రయోజనం లేదు" అని ఆయన అన్నారు. మూసీ ప్రక్షాళన, 'హైడ్రా' వంటి ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రభుత్వం గాలికొదిలేసిందని దుయ్యబట్టారు.

తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై ఆగ్రహం

ఉద్యమ సమయంలో ఎంతో స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడంపై హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇదేనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెస్తానన్న మార్పు? తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిన తల్లి విగ్రహాన్ని మార్చాల్సిన అవసరం ఏమొచ్చింది?" అని ప్రశ్నించారు. రాజీవ్ యువశక్తి పేరుతో కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే లబ్ధి చేకూర్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తారా?

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. "కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామంటున్నారు. ఆయన ప్రవేశపెట్టిన రైతు బంధు, కల్యాణ లక్ష్మి వంటి పథకాలను రద్దు చేస్తారా? ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశారు, వాటిని తీసేస్తారా? అద్భుతమైన సచివాలయాన్ని నిర్మించారు, దాన్ని కూల్చేస్తారా? హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే, దాన్ని కూడా తొలగిస్తారా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని హరీశ్‌రావు విమర్శించారు. "దేవుడి మీద ఒట్టేసి మరీ మాట తప్పిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి" అని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# మరోసారి కరోనా కలకలం... డబ్ల్యూహెచ్ఓ స్పందన

సీక్వెన్సింగ్ నమూనాల ద్వారా ఈ కొత్త వేరియంట్లు ఒమిక్రాన్ జాతికి చెందిన ఉప రకాలుగా నిర్ధారణ అయ్యాయి. 2022లో ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ వేగంగా వ్యాప్తి చెందడానికి ఒమిక్రాన్ వేరియంటే కారణమన్న సంగతి తెలిసిందే. మన దేశంలో ఎల్ఎఫ్.1, ఎక్స్ఎఫ్‌జీ, జేఎన్.1, ఎన్‌బీ.1.8.1 వంటి వేరియంట్లను గుర్తించగా, వీటిలో మొదటి మూడు వేరియంట్లే ఎక్కువగా వ్యాప్తిలో ఉన్నాయని ఐసీఎంఆర్ చీఫ్ రాజీవ్ బహల్ ఇటీవల వెల్లడించారు.


దేశంలో కరోనా వైరస్ మరోసారి కలకలం రేపుతోంది. రోజురోజుకూ కొవిడ్ పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించిన తాజా గణాంకాల ప్రకారం, జూన్ 1వ తేదీ ఉదయం 8 గంటల సమయానికి దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 3,758కి చేరింది. ఈ పరిణామం ప్రజల్లో మళ్లీ కొవిడ్ భయాలను రేకెత్తిస్తోంది.

వివిధ రాష్ట్రాల్లో కేసుల వివరాలు

తాజా గణాంకాల ప్రకారం, అత్యధికంగా కేరళలో 1400 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర (485), ఢిల్లీ (436), గుజరాత్ (320), పశ్చిమ బెంగాల్ (287), కర్ణాటక (238) రాష్ట్రాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే, ఆంధ్రప్రదేశ్‌లో 23 క్రియాశీల కేసులు ఉండగా, తెలంగాణలో 3 కేసులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కలిపి మొత్తం 3,758 మంది కొవిడ్‌తో చికిత్స పొందుతున్నారు. ఈ ఏడాది కొవిడ్ కారణంగా మరణించిన వారి సంఖ్య 28కి చేరినట్లు అధికారిక సమాచారం.

# స్వంత ఇంటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 01**

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలానికి చెందిన 588 మంది లబ్దిదారులకు, లక్షెట్టిపేట్ మండలానికి చెందిన 477మంది లాబ్దిదారులకు, లక్షెట్టిపేట్ మున్సిపాలిటీకి చెందిన 237 మంది లబ్దిదారులకు, హాజీపూర్ మండలానికి చెందిన 281 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్దిదారులకు అందజేసిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు




మాట్లాడుతూ ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లును ఇస్తామని చెప్పి మాటను నిలబెట్టుకొని ఇప్పటివరకు దండేపల్లి మండలంలో 692 మంది లబ్దిదారులకు, లక్షెట్టిపేట్ మండలానికి, మున్సిపాలిటీకి 931 మంది లబ్దిదారులకు మరియు హాజీపూర్ మండలానికి 445 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్లును ఇచ్చామని చెప్పారు.. పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఎంపికైన ధర్మరావుపేట్ , ర్యాలీ, కొత్తూరు గ్రామాల ఇందిరమ్మ ఇళ్ల లాబ్దిదారులు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ని శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో సంబంధింత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆ శివుడే ఎంచుకున్న మరకత శివలింగ నామ కరణ భక్తుడు

- ఆలయ పునః నిర్మాణ శ్రీకారకుడు
- కోటి దీపోత్సవంలో ధర్మకర్త అవార్డునందుకోవడంతో తెలుగు రాష్ట్రలాకు పరిచయం
- వేలాది మంది భక్తులకు ఆలయ అభివృద్ధి కారకుడు నరేషే అని తెలుసు
- నరేష్ ధర్మకర్తగా ఉన్నప్పుడు జరిగిన ఉచిత అభిషేక పూజలు, సేవలు
- ప్రస్తుతం వ్యాపార కేంద్రంగా మారిన చందిప్ప మరకత శివాలయం
- నరేష్ కు పేరు వస్తుందన్న అక్కసుతో... ఊరు మాది అన్న గర్వంతో భక్తుల కార్యక్రమంపై ఆటంక
- ఆలయ కమిటి వార్తలు అబద్ధం... నిజాలను చెప్పిన నరేష్ కుమార్...

నిజాలను చెప్పిన భాదితులు....



శంకర్ పల్లి వెలుతురు జూన్, 1 : చందిప్ప ఆలయం అభివృద్ధి విషయంలో నరేష్ వాక్యాలు అబద్ధమని కమిటి ఇచ్చిన వార్తలను ఖండిస్తూ ఆదివారం నాడు స్థానిక ముదిరాజ్ భవనం లో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ మాట్లాడుతూ మే 28వ తేదీన పద్మక్రాంతి పత్రికలో బుచ్చన్న విలేకరి ప్రచురించిన చెంబెడు నీల్లు 50 రూపాయలు, శనార్థి తెలంగాణ దిన పత్రికలో భక్తులపై పూజారి దురుసుతనం వార్తలు నిజం కావని, సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ చెప్పి వార్తలు రాయించాడని, ఆ విషయం మాదృష్టికి వచ్చిందని ప్రస్తుత మరకత శివలింగ దేవాలయం కమిటి సభ్యులు తెలపడం పచ్చి అబద్ధం, అని, ఎంతో హాస్యాస్పదంగా ఉందని నరేష్ కుమార్ కొట్టి పారేసారు. ప్రెస్ మీట్ లో గణేష్ నగర్ కు చెందిన సంధ్య అనే భక్తురాలు మాట్లాడుతూ, మొన్నటి అమావాస్య నాడు తాను, తన స్నేహితురాలు చిట్టి ఆలయానికి వెల్లామన్నారు. ఇంటి నుండి తీసుకెల్లిన నీల్లను గుడి ఆవరణలో ఉన్నశివలింగం పై పోయడానికి వెళుతుంటే, పూజారి ఏయ్ అంటూ వచ్చి లింగం పై మీరు తెచ్చుకున్న నీటిని ఏ విధంగా పోస్తున్నావ్ అంటూ గద్దించి తగువుకు దిగాడన్నారు. ఎందుకు పొయ్యవద్దు అని అడుగగా రూ.50 పెట్టి మా వద్ద తీసుకున్న నీటినే పోయాలని అన్నాడని చెప్పారు. ఇంతకు ముందు ఇలాంటి నియమాలు గుడిలో లేవు కదా అని అడుగగా అప్పుడు కమిటి వేరు, ఇప్పటి కమిటి వేరు అని అన్నాడన్నారు. కాని ఆమె తన నీటిని లింగం పై పోయగా వెంటనే పూజారి అమె పైకి కోపంగా దగ్గరి వచ్చి భయభ్రాంతులకు గురి చేశాడని చెప్పారు. దీంతో మనస్థాపానికి గురైన నేను ఒక పూజారి మహిళా భక్తుల పట్ల ఇలా ప్రవర్తించడం ఎంత వరకు సమంజసం అని, అప్పుడు నరేష్ కుమార్ ఆద్వర్యంలో గుడి ఉన్నప్పుడు ఇలాంటి నియమాలు ఏవి లేవు కదా అని బాధపడ్డానని, అంతే కాక శనీశ్వరున్ని అభిషేకించడానికి కూడా రూ.60 టికెట్టు పట్టారని విలేకరుల సమావేశంలో ప్రజలకు మీడియా సమక్షంలో తెలపుతున్నాను అన్నారు. అనంతరం మరొక బాధితుడు కానాపూర్ కు చెందిన కార్తిక్ అనే మరొక భక్తుడు మాట్లాడుతూ ఇటీవల తన పెండ్లి రోజు సందర్భంగా చందిప్ప మరకత శివాలయానికి వెళ్లగా పూజ నిమిత్తమై రూ.201 పెట్టి టికెట్టు తీసుకోవాలని తెలిపాడు. రూ.201 టికెట్టు ఎందుకు అని అక్కడి కమిటి వారిని అడుగగా, అది గుడి అభివృద్ధి కోసం పర్వదినాలలో ఈ టికెట్టు ఉంటుందని తెలిపారన్నారు. అనంతరం మల్లీ ఈ మధ్యనే గుడికి వెళ్లగా ఆ టికెట్టు ధర రూ.500లకు పెంచారన్న విషయం తెలిసి వెంటనే ఓ భక్తురాలి వద్ద ఉన్న ఆ టికెట్టును తీసుకొని ఫోటో తీసుకున్నాని ఆ టికెట్టును ప్రెస్ మీట్ లో చూయించాడు. కార్తిక మాట్లాడుతూ ఈ గుడిని నాకు పరిచయం చేసింది నరేష్ కుమార్ అని ఆయన హయాంలో ఉన్న ఉచిత సేవలు నేడు కనుమరుగయ్యాయని ఆగ్రహం చెందాడు. దేవుని సన్నిది లో ఉంటూ ఇలాంటి మోసాలు చేయడం హిందూ సమాజం మీకు నేర్పింస్తుందా అని మండి పడ్డాడు. మీరు చేస్తుంది తప్పు, ఇలా చేస్తే ఆ దేవుడు కూడా మిమ్మల్ని క్షమించడు అని ఆవేశంగా అన్నాడు. గత మంగళవారం నాడు బాలాజీ ఫ్లెక్సి యజమాని పాండు యాదవ్ అనే భక్తుడు ఈ గుడికి వెళ్లగా కారు పార్కింగ్ కోసం రూ.20 టికెట్టు తీసుకున్నారని, కాగా తన కారును కాస్త గుడికి దగ్గరగా తీసుకెల్తుంటే, ఓ కమిటి సభ్యుడు పల్సర్ పై వేగంగా వచ్చి కారు ఇక్కడ నిబెడితే తన కారు టైర్లలో గాలి తీసేస్తానని తనని బెదిరించాడని తెలిపాడు. కాగా ఇటీవల ప్రారభమైన హనుమాన్ గుడికి వచ్చిన సాధువు ఫోటో ను నరేష్ కుమార్ ఎడిట్, మార్ఫింగ్ చేసి తన స్టేటస్ పెట్టాడని కమిటికి చెందిన సదానందం గౌడ్ అజానానికి స్పందించిన నరేష్ కుమార్ మాట్లాడుతూ అప్పట్లో శివాలయం ఆలయ ప్రారంభం తరువాత ఆంధ్రా నుండి తెప్పించి నాటిన నాగపుష్పం చెట్టు వద్ద తాను నిలబడి స్వామితో మాట్లాడుతున్న సంధర్భం 2014వ సంవత్సరం నాటిదని తెలిపారు. ఎందుకనగా ఆ ఫోటో తీసుకున్న సందర్భంలో సదానందం ఏమైన ఆలయంలో ఉన్నాడా అని ప్రశ్నించారు. గమనించదగ్గ విషయం ఏమంటే ఆ ఫోటోలో చందిప్ప గ్రామానికి చెందిన శివ అనే అబ్బాయి కూడా ఉన్నాడన్న నిజం సదానందం కండ్లకు కనిపించక పోవడం సిగ్గ చేటు అన్నాడు. ఒక ఆలయానికి పేరు పెట్టడానికి ఏ శాస్త్రాలు నరేష్ చదివాడని, పీఠాధిపతులకు మాత్రమే తెలుసని సదానందం అన్న ప్రశ్నకు జవాబుగా నరేష్ మాట్లాడుతూ నేను పేరు పెట్టింది శివలింగానికే కాని ఆలయానికి కాదన్న తెలివి కూడా అతనికి లేదని నవ్వారు. తన ఊర్లో ఉంటూ మురికి వాతావరణంలో ఉన్న ఈ శివ లింగాన్ని పట్టించుకోని సదానందంకు గాని కమిటి సభ్యులకు గాని ఎందుకు రాలేదని, అది వారి దృష్టి లోపమా అని నరేష్ దుయ్యా బట్టారు. ఆ లింగం లేద ఆకు పచ్చ రంగులో ఉండటంతో ఆ లింగానికి తాను మరకత శివ లింగం అని పేరు పెట్టానని, మరకతం అనేది సంస్కృత పదమని తెలుగులో ఆకు పచ్చ రంగు అనే పరిజానం, విజానం నాకు ఉంది కాబట్టి ఆ భగవంతుడు నాతో పేరు పెట్టింకొని వెలుగులోకి వచ్చాడని లోకం గుర్తించింది కాని మీకు అర్థం కాలేదని నవ్వుకున్నాడు. వీడియో రావుకు మాపై చెడు అభిప్రాయం ఉంటే మళ్లీ వచ్చి అన్నదాన సత్రానికి సహకరించే వాడా అన్న ప్రశ్నకు నరేష్ మాట్లాడుతూ వీడియో రావుకు ఈ లింగం గురించి చెప్పేటప్పుడు సురేందర్ దివాకర్ నా పక్కనే ఉన్నాడని ఈ శివలింగం ఫోటోను చూపి గ్రామానికి తీసుకొచ్చిన విషయం మీకెవ్వరికి తెలియదని, పూజారి బుచ్చప్పడు, నాకు, వీడియోరావు అసిస్టెంట్ రవికి మాత్రమే తెలుసు అని బదులిచ్చారు. ఆ సమయంలో ఆ దుర్గంధ వాతావరణాన్ని చూసి గుడిలోనికి రావడానికి కూడా వీడియో రావు దంపతులు భయపడ్డారని తెలిపారు. ఈ దుస్థితిలో ఉన్న గుడి తీరును చూసి ఈ ఊరి వాతావరణం నాకు అర్థమయ్యిందని, ఇక్కడ మనమనుకున్నట్లు గుడి కట్టగలుగుతామా అన్న అనుమానం వస్తుంది అని నాతో అన్నారు. అవన్ని నేను చూసుకుంటాను సర్ అని చెప్పి నేను చెప్పి ఒప్పించినందుకే నా మాట మీద గుడి నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. షెడ్డు విషయంలో సుంకర సత్యనారాయణ అనే రిటైర్డ్ పోలీసు ఆఫీసర్ తో దయాకర్ మాట్లాడాని సదానందం అన్న ప్రశ్నకు నరేష్ బదులిస్తూ, దయాకర్ ఎన్ని సార్లు చెప్పినా సర్ తక్కువగా స్పందించాడని అప్పుడు నేనే నెంబర్ తీసుకొని ఆద్యాత్మికం, సేవా ధృకృతం గురించి అతనికి చెప్పి ఒప్పించానన్న విషయం గుర్తు చేశారు. అంతే కాక షెడ్డు నిర్మాణం పూర్తి అయ్యే వరకు లేబర్ ఖర్చులు, వారి టిఫిన్లు, భోజనాల ఖర్చులు నేనే నా ఖర్చుతో శంకర్ పల్లి నుండి తీసుకెల్లి చూసుకోవడమే కాక అత్యవసర సందర్భాలలో వారితో కలిసి ఓ కూలీ లాగ పని చేసిన విషయం గ్రామస్తులకే కాక శంకర్ పల్లి భక్తులకు కూడా తెలుసు, ఏ ఒక్క రోజు దయాకర్ గాని, నువ్వుగాని పని చేసారా అని మండి పడ్డారు. కిషోర్ కార్తికేయ మాట్లాడుతూ ఈ రోజు ఈ లింగం తనకు, ఈ సమాజానికి, దేశానికి తెసిందంటే దానికి కారణం నరేష్ అన్న ఒక్కడే అన్నాడు. తాను కూడా తనకు తెలిసిన వారిని కూడా తీసుకెల్లానని, నరేష్ అన్న అభిషేక పూజలు చేస్తున్న హయాంలో ఆ అభిమానం, ప్రేమ, దేశ భక్తి, దైవ భక్తి, ప్రసంగాలు భక్తులందరినీ ఎంతగానో తన్మయ పరిచాయని, ఈ విషయం యావత్తు సమాజానికి తెసుసన్నారు. ఇప్పుడు వ్యాపార కేంద్రంగా మార్చారని, టికెట్లు పెట్టడానికి మీకు ఎండోన్ మెంట్ శాఖ వారు అధికారికంగా పర్మిషన్ ఇచ్చారా, ఇస్తే చూయించండి, దయాకర్ కు మేమే గుడి నుండి అంతర్జాతీయ ప్రచారకర్త చైర్మన్ అనే పదవి ఇచ్చామని అన్నారు కదా!... చార్మినార్ నాదే, అయోధ్య నాదే అని నేను ప్రచారం చేస్తే అది చట్టబద్ధమవుతుందా అని మండిపడ్డారు. మరకత శివలింగం అని పేరు పెట్టి 5 సంవత్సరాలు తిరిగి దాతను తీసుకెల్లి గుడి కట్టించి రాత్రిపగలు కష్టపడి పని చేసిన వ్యక్తి నరేష్ కుమార్ అని ఊరు మాది అన్న అహంకారంతో సొమ్ము ఒకరిది సోకు ఒకరిదిలా ఈ గుడి వ్యవహారం తయారయ్యిందని అన్నాడు. అన్య మతస్తుల దగ్గర కూడా ఇలాంటి నమ్మక ద్రోహాలు ఉండవని, మన హిందువత్వం ఇలా మారడం సిగ్గుగా ఉందన్నారు. మీ ప్రవర్తన మార్చుకోక పోతే ఎండోన్మెంటుకు పిర్యాదు చేస్తానని హెచ్చరించారు. అనంతరం ఉమామహేశ్వరి అనే భక్తురాలు మాట్లాడుతూ శిథిలమై ఉన్న ఈ గుడిలోని లింగానికి నరేష్ అన్నా ద్వారా నా భర్త కీ.శే.రాజగోపాల్ శర్మ, శిష్యులు సత్య, గణపతిలు రెండు శివరాత్రి పర్వదినాలలో లింగోద్భవ సమయంలో స్వామి కి ఇష్టమైన నైవేద్యాలతో అభిషేకాలతో పూజలు చేసినప్పుడు మీరెక్కడున్నారని ప్రశ్నించారు. నరేష్ అన్నను దేవుడు ఎంచుకున్నాడని, ఒక రామ దాసులా, భక్త కన్నప్పలా భక్తితో రాత్రి పగలు కష్టపడి, పురోహితులతో, పండితులతో యజాలు హెూమాలు చేయించిన మహాను భావుడని కొనియాడారు. ఆయన మూలంగానే మేమందరమే కాక ఆంధ్రా, తెలంగాణ వాల్లకు తెలిసిందని తెలిపారు. నరేష్ అన్నకు పేరొస్తుందని మీకెందుకు కక్ష, ఆ శివుడెంచుకున్న నరేష్ అన్న ద్వారానే కదా మీ గుడికి గుర్తింపు వచ్చిందని, ఆ పరమేశ్వరునికంటే ఎక్కువనా మీరు, మీరు కర్మ ఫలాన్ని అనుభవిస్తారని మండి పడ్డారు. అనంతరం ఉష మాట్లాడుతూ నరేష్ అన్న హయంలో గుడి ఎంతో శుచి శుభ్రతగా ఉండేదని, కాని ప్రస్తుతం గుడి అక్కడక్కడ అపరిశుభ్రంగా ఉందని, అధిక టికెట్లు పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారు కదా, గుడిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్న జ్ఞానం కూడా మీకు లేదా అని ధూషించారు. శివుడికి పేరు పెట్టి ప్రాచుర్యంలోకి తెచ్చిన నరేష్ అన్నకు కాక మీకు పేరు వస్తుందా, అలా ఆశించడం స్వామి ద్రోహం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లీ మహిళల పట్ల పూజారులు కాని, కమిటి సభ్యులు కాని దురుసుగా ప్రవర్తిస్తే స్థానిక పోలీసులకే కాక ఎండోన్మెంట్ వారికి కూడా పిర్యాదు చేస్తామని నిప్పులు చెరిగారు. ఇదిలా ఉండగా గమనించదగ్గ విషయం ఏమంటే చందిప్ప గ్రామానికి చెందిన యూట్యూబ్ ఛానెల్ రిపోర్టర్ సురేష్ ఇటీవల మా సేవా ఫౌండేషన్ కార్యాలయానికి వచ్చి ఆపరేషన్ సింధూర్ విషయంలో వీడియో చేశారు. ఈ సందర్భంగా మాతో మాట్లాడుతూ నరేష్ అన్నా చందిప్ప గుడి మీతోనే అభివృద్ధి చెందిన విషయం ఇరు రాష్ట్రాలకు తెలుసు అయితే ఇటీవల క్యూ న్యూస్ లో వచ్చిన గుడి కమిటి విషయంలో ఆందోళన పడ్డ కమిటి సభ్యులు ఒక కుట్ర పన్నుతున్నారని తెలిపారు. నాలుగైదు లక్షలు ఖర్చు అయినా సరే మీడియా వారినందరిని పిలిచి నరేష్ కు వ్యతిరేకంగా ప్రెస్ మీట్ పెట్టాలని, అందుకు ఏర్పాటు చేస్తావా అని నాతోనే అన్నారని తెలిపాడు. ఈ విషయం మీకు ముందే చెబుతున్నానని జాగ్రత్త పరిచాడు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ గుడికి వచ్చిన మహిళలపై సంక్రాంతి నాడు జరిగిన దౌర్జన్యం పై పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన పిర్యాదు అలేగే ఉందని, ఈ గుడి విషయంలో నరేష్ చేసిన సేవలు, పనులను మీడియా ద్వారా మీరే చూస్తారని, ఈ రోజు గుడి ఈ స్థితిలో ఉందంటే అందుకు కారణం నా శ్రమ, పట్టుదల, అచంచల భక్తి అని చెప్పారు. వచ్చిన భక్తులకు మా పాల దుకాణం నుండి పాలు, పెరుగు, తేనె, నెయ్యిలు ఉచితంగా ఇవ్వడం, అలాగే భక్తులకు మా ఇంట్లోనే భోజనాలు పెట్టడం, స్టికర్లు ముద్రించి పంచడం, వెబె సైట్ తయారు చేసి ప్రపంచాని తెలియచేయడం, దేశభక్తి, దైవభక్తి, ప్రకృతి, సమాజం పట్ల సందేశాలు ఇస్తేనే గుడి భక్తులు తండోపతండాలుగా వచ్చారన్న విషయాన్ని గుర్తుంచుకోవలన్నారు. దైవ సన్నిధిలో ఉన్న మీరు మోసాలకు, కుట్రలకు పాల్పడితే భవిష్యత్తులో ఆ కర్మ ఫలితం మీరే అనుభవిస్తారని మండి పడుతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డుమెంబర్ నాగమణి, ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు జైరాంరెడ్డి, జనరల్ సెక్రటరి వేణేంద్రచారి, సభ్యులు మహేందర్ రెడ్డి, రాజు, పూజారి బుచ్చప్ప, ధీరజ్, సిద్ధార్థ, విద్యానంద చారి, నరేష్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు కేసీఆర్ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు..





హైదరాబాద్ వెలుతురు జూన్ 01: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఆగమైన తెలంగాణను అభివృద్ధి చేసుకున్నాం. అనతి కాలంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుకొన్నాం. తెలంగాణ మరింత ప్రగతిని సాధించాలి. సకలజనుల జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలి. ప్రజల జీవన విధానం గుణాత్మకంగా సాగే దిశగా ప్రభుత్వం పాలన ఉండాలి అని కేసీఆర్ పేర్కొన్నారు. శాంతియుతంగా పార్లమెంటరీ పంథాలో కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఆగమైన తెలంగాణను స్వయం పాలనలో అభివృద్ధి చేసుకున్నామని కేసీఆర్ తెలిపారు. సకల జనుల సంక్షేమాన్ని కొనసాగిస్తూ, సమస్త రంగాల్లో ప్రగతిని సాధిస్తూ, పదేండ్ల అనతికాలంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుకున్నామని కేసీఆర్ వివరించారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ, అన్ని వర్గాల ప్రజల జీవన విధానం మరింత గుణాత్మకంగా సాగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకొని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సూచించారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల్లో విశ్వాసం నింపాలని స్పష్టం చేశారు. తెలంగాణ మరింత ప్రగతిని సాధిస్తూ, పాడి పంటలతో వర్ధిల్లుతూ, రైతులు సబ్బండ కులాలు, సకలజనుల జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలని కేసీఆర్ ఆకాంక్షించారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలువురు పోలీస్ అధికారులకు ఉత్తమ అవార్డులు









వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 01 రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్ తెలంగాణ పోలీసు సేవా పతకం విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారుల, సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహెూన్నత, సేవా పతకాలను ప్రకటించింది. దానిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి మంచిర్యాల జిల్లా కి చెందిన అధికారుల, సిబ్బంది (07) ఏడుగురికి ఉత్తమ సేవ,సేవ పతకాలు పొందడం జరిగింది. తెలంగాణ స్టేట్ పోలీస్ మహెూన్నత సేవా పతకం పొందిన పోలీస్ వివరాలు

బి శ్రీనివాస్ రావు ఏ ఎస్ ఐ రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తెలంగాణ స్టేట్ పోలీస్ సేవా పతకం పొందిన పోలీస్ వారి వివరాలు

1. పి కరుణాకర్ డిసిపి పెద్దపల్లి జోన్ రామగుండం కమిషనరేట్.
2. సిహెచ్ ప్రతాప్ ఏసిపి సిఏఆర్ బెల్లంపల్లి రామగుండం కమిషనరేట్.
3. పి సహదేవ్ సింగ్ ఎస్ఐ పోలీస్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రామగుండం
4. ఎస్ సుధాకర్ ఏఎస్ఐ 1785 గోదావరిఖని టూ టౌన్
5. వి మల్లేశం ఏ ఎస్ ఐ 16 86 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రామగుండం
6. ఎం సత్య హెడ్ కానిస్టేబుల్ 2603 (వర్టికల్స్) వన్ టౌన్ గోదావరిఖని పోలీస్ స్టేషన్. లు పతాకాలు పొందడం జరిగిందన్నారు.

## 10వతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులపై చదువుల కోసం సువర్ణ అవకాశం కల్పించనున్న సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్...

- విద్యార్థులు స్థిరపడే వరకు ఏ కోర్సు చేసిన అయ్యే ఖర్చును భరించేలా ముందుకు వచ్చిన కపిల్ విద్యా వారధి
- తల్లిదండ్రులు లేని, నిరుపేద, ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు, 470 పై మార్కులు సాధించిన వారికి 8వ తేదీన అర్హత పరీక్ష...
- సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు అప్పిడి రాజారెడ్డి...

కరీంనగర్ వెలుతురు జూన్ 01: పదవ తరగతి లో ఉత్తీర్ణులైన నిరుపేద , తల్లిదండ్రులు లేని విద్యార్థుల పై చదువుల కోసం ఆర్థిక సహాయం చేయడానికి సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ నిర్ణయం తీసుకుందని , అందులో భాగంగా కపిల్ విద్య వారధి పేరుతో విద్యార్థులకు ఆర్థిక చేయూతని వ్వడానికి అవకాశం కల్పిస్తున్నట్లు ట్రస్టు ఉపాధ్యక్షులు అప్పిడి రాజిరెడ్డి తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు, తల్లి , తండ్రి లేని విద్యార్థులు , 470 పై మార్కులు సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఇందుకోసం సంస్థ ఈనెల 8 న నిర్వహించనున్న అర్హత పరీక్ష లో అత్యధిక మార్కులు సాధించిన పదిమంది విద్యార్థినీ, విద్యార్థులను చేయడం జరుగుతుందని , ఎంపికైన వారు ఏ కోర్సు చేసిన, జీవితంలో వారికి నచ్చిన ఏ వృత్తిలోనైనా స్థిరపడే వరకు సంస్థ ద్వారా ఆర్థిక సహాయం చేయడంజరుగుతుందని తెలిపారు. సంక్షేమ ట్రస్ట్ చారిటబుల్ ట్రస్ట్ ను కరీంనగర్లో 1990 లో స్థాపించబడిందని, ట్రస్టు ఆధ్వర్యంలో సుశ్రుత క్యాన్సర్ హాస్పిటల్, కపిల్ బాల కుటీర్, సంక్షేమ స్కాలర్ స్కీం లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులు విద్యను కొనసాగించే ఆశయాన్ని గౌరవించి వారికి అవసరమైన మద్దతు అందించడం కోసం తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ట్రస్ట్ సువర్ణ అవకాశం కల్పిస్తుందని చెప్పారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు www. Kapil Vidya varadhi .org వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో జూన్ 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని , జూన్ 8న కరీంనగర్లో అర్హత పరీక్ష ఉంటుందని తెలిపారు.

## నెలలు గడుస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందని జీతాలు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని వెంటనే జీతాలు ఇప్పించాలి.
- జాజుల లింగంగౌడ్



హైదరాబాద్ వెలుతురు జూన్ 01: నెలలు గడుస్తున్న ఔట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ బేసిక్ లో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకొని జీతాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల్లో మెజార్టీగా బడుగు బలహీన వర్గాల ప్రజలే ఉంటారని ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ లో మరియు గురుకులల్లో పనిచేస్తున్న వర్కర్లకు కొన్ని నెలలుగా జీతాలు రాకపోతే ఎన్ని ఇబ్బందులు పడతారో ఒకసారి రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలని అన్నారు. గొడ్డు చాకిరీ చేసుకుంటు సమయానికి జీతాలు ఇవ్వకపోవడం సరి కాదన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి







**మునుగోడు వెలుతురు జూన్ 01:**

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి 58 వ జన్మదినం సందర్భంగా మునుగోడు లోనే అధికారిక క్యాంపు కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. రక్తదానం చేసిన యువకులకు పత్రాలు అందజేశారు. అనంతరం తన జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా అభిమానులు కార్యకర్తలకు వడ్డించారు... రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు, నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు మునుగోడు క్యాంప్ కార్యాలయానికి చేరుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మునుగోడు నియోజకవర్గంతో పాటు వివిధ జిల్లాల నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి పెద్ద ఎత్తున మనుగోడుకి నాయకులు వచ్చారు... కొందరు బొకేలు శాలువాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలుపగా..మరికొందరు నోట్ బుక్స్, పెన్నులు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు... నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులతోపాటు అధికారులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు... మునుగోడు నియోజకవర్గానికి చెందిన దివ్యాంగులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి పైన ఉన్న అభిమానంతో క్యాంపు కార్యాలయానికి వచ్చి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు... తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి ప్రయాస పడుతూ అభిమానంతో వచ్చిన దివ్యాంగుల మధ్య కూర్చుని వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు... జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి తో పాటు, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ బండ్రు శోభారాణిలు మునుగోడు



క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు...

# కెసిఆర్ కు నోటీసులు ఇస్తే తెలంగాణ కు ఇచ్చినట్లే అని కవిత మాట్లాడడం విడ్డూరం

- నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శంభు వెంకటరమణ



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:**

తప్పు చేస్తే ఎవరినైనా విచారించడానికి గాని నోటీసులు ఇవ్వడానికి గాని పూర్తి అధికారాలు న్యాయస్థానానికి ప్రభుత్వానికి ఉంటాయని నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సంబు వెంకటరమణ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కు నోటీసులు ఇస్తే తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లే అని కవిత మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలంగాణ ప్రజలను పది సంవత్సరాలు బురద జలగలుగా పీల్చుకొని రక్తం తాగారని పాత స్కూటర్ మీద పయనించే కెసిఆర్ ఫామ్ హౌస్ లో ఉండే వరకు వచ్చాడని మరి అధికారం రాకముందు ఆస్తులెన్నీ అధికారం వచ్చిన తర్వాత ఉన్న ఆస్తులేంటి ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకుంటే ఇక్కడ లిక్కర్ రాణి గా పేరు తెచ్చుకున్న కవిత కాలేశ్వరం ప్రాజెక్టు పగుళ్లపై 1 కెసిఆర్ కు నోటీసులిస్తే అది తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చినట్లు అని మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కవితకు ఏమనిపిస్తలేదు కానీ ప్రజలు విస్తు పోతున్నారు పన్నెండు వందల మంది ప్రాణం త్యాగం వల్ల సోనియమ్మ పార్లమెంట్ ని స్తంభింపజేసి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సంగతి కల్వకుంట కుటుంబం మర్చిపోయి తామేదో తెలంగాణ సాధించినట్లు చెప్పుకొని వాళ్ళు ఏ అవినీతి పనిచేసిన ఎంత డబ్బు సంపాదించిన అడిగే వాళ్ళు లేరని అనుకోని చెప్పలేని అక్రమాలు చేసి ఫోన్ ట్యాపింగ్ కూడా చేసి ఇప్పుడు గురిగింజ మాదిరిగా మాట్లాడడం సిగ్గుచేటని దివ్య బట్టారు. కెసిఆర్ చేసిన తప్పుడు పనులకు తెలంగాణ రాష్ట్రానికి నోటీసులు ఇచ్చినట్టు ఎందుకు అవుతుందని అన్నారు. ఏ తప్పు చేయకుంటే భయపడాల్సిన అవసరం లేదు కదా ఇకనైనా తెలంగాణ పార్టీ నీళ్ళు నియమాకాలు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా పరీక్షలన్నీ ముందే లీకేజీ చేసి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం అని మర్చిపోతున్న కవిత మరొక్కసారి గుర్తు చేస్తున్నాం నీకు ఇచ్చిన నోటీసులు తెలంగాణ రాష్ట్రానికి వర్తించవు ఎవరు తప్పు చేస్తే వాళ్లకు శిక్ష తప్పదు అది గుర్తుంచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రహీం సత్యనారాయణ శివాజీ హనుమంత్ రెడ్డి కొండపల్లి వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో తగ్గుముఖం పట్టిన సైబర్ నేరాలు!

- తెలంగాణలో తగ్గిన సైబర్ క్రైమ్ ఫిర్యాదులు
- 2025 తొలి నాలుగు నెలల్లో 11 శాతం క్షీణత
- ఆర్థిక నష్టాలు కూడా 19 శాతం తగ్గుముఖం
- టీజీసీఎస్‌బీ సమర్థవంతమైన చర్యలే కారణమని వెల్లడి
- సైబర్ నేరగాళ్ల అరెస్టులు మూడు రెట్లు అధికం

**హైదరాబాద్ వెలుతురు జూన్ 01:**

తెలంగాణ రాష్ట్రంలో సైబర్ నేరాల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టింది. 2025 సంవత్సరం మొదటి నాలుగు నెలల్లో సైబర్ క్రైమ్ ఫిర్యాదులు 11 శాతం తగ్గినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) వెల్లడించింది. ప్రజల్లో పెరిగిన అవగాహన, డేటా ఆధారితంగా పటిష్టమైన నిఘా, తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవడం వంటి కారణాల వల్లే ఇది సాధ్యమైందని పోలీస్ శాఖ అధికారులు తెలిపారు. టీజీసీఎస్‌బీ అందించిన వివరాల ప్రకారం, 2024లోని మొదటి నాలుగు నెలలతో పోలిస్తే, 2025 జనవరి నుంచి ఏప్రిల్ మధ్య కాలంలో సైబర్ నేరాల ఫిర్యాదులతో పాటు వాటి ద్వారా జరిగే ఆర్థిక నష్టాలు కూడా గణనీయంగా తగ్గాయి. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేపట్టిన కార్యక్రమాలు, చురుకైన దర్యాప్తు, డేటా విశ్లేషణ ఆధారంగా అమలు చేసిన వ్యూహాత్మక కార్యకలాపాలు, వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయం వంటి అంశాలు ఈ సానుకూల మార్పునకు దోహదపడ్డాయని బ్యూరో పేర్కొంది. ఈ విషయంపై టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖా గోయల్ మాట్లాడుతూ, "2024 జనవరి-ఏప్రిల్ మధ్య కాలంతో పోలిస్తే, 2025 ఇదే కాలంలో రాష్ట్రంలో ఆర్థిక సైబర్ నేరాల ఫిర్యాదులు 11 శాతం తగ్గాయి. అంతకుముందు త్రైమాసికం (2024 సెప్టెంబర్-డిసెంబర్)తో పోల్చినా కూడా 5.5 శాతం తగ్గుదల కనిపించింది. ఇదే సమయంలో, దేశవ్యాప్తంగా సైబర్ క్రైమ్ ఫిర్యాదులు 28 శాతం పెరగడం గమనార్హం" అని వివరించారు. ఆర్థిక నష్టాల గురించి ఆమె ప్రస్తావిస్తూ, "తెలంగాణలో సైబర్ నేరాల ద్వారా ప్రజలు కోల్పోయిన మొత్తం సొమ్ము 2024 జనవరి-ఏప్రిల్ కాలంతో పోల్చినప్పుడు 2025లో 19 శాతం తగ్గింది. ఇది అంతకు ముందు త్రైమాసికంతో (2024 సెప్టెంబర్-డిసెంబర్) పోలిస్తే 30 శాతానికి పైగా తక్కువ. జాతీయ స్థాయిలో ఇదే కాలంలో సైబర్ నేరాల వల్ల ఆర్థిక నష్టాలు 12 శాతం పెరిగాయి" అని తెలిపారు. పోగొట్టుకున్న డబ్బును రికవరీ చేసే విషయంలో కూడా తెలంగాణ మెరుగైన పనితీరు కనబరిచిందని, 2024లో 13 శాతంగా ఉన్న రికవరీ రేటు 2025లో 16 శాతానికి పెరిగిందని టీజీసీఎస్‌బీ డైరెక్టర్ వెల్లడించారు. ఫిర్యాదుల పరిష్కారంలో సమర్థత, బ్యాంకులు మరియు ఇతర వేదికలతో మెరుగైన సమన్వయం ఇందుకు కారణమని ఆమె పేర్కొన్నారు.

# సైనిక పాఠశాలలు తెలంగాణలో ఎక్కడ ???

రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 01 తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, పది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఒక్క సైనిక పాఠశాల కూడా స్థాపించకపోవడం, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల ఎంత వివక్ష చూస్తుందో అర్థం చేసుకోవచ్చు. 1961 సంవత్సరంలో వి.కే.మేనన్ రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, రక్షణ శాఖ సైనిక స్కూల్ సొసైటీ ఏర్పాటు కావడం జరిగింది. అప్పటినుండి భారతదేశంలో విద్యార్థి దశ నుండే విద్యార్థులను సైన్యం వైపు ఆకర్షించే విధంగా ఉత్తమ విద్య, సాహస కృత్యాలు, ఎన్సిసి,ఎన్ఎస్ఎస్, సేవా కార్యక్రమాలతో ఈ పాఠశాలలను నిర్వహించడం జరుగుతుంది. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఇంటర్మీడియట్ స్థాయితోనే త్రివిధ దళాలలో ఆఫీసర్ క్యాడర్, దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించి యోధులుగా తయారవుతారు. అంతేకాకుండా భారత నావెల్ అకాడమీలో త్రివిధ దళాలను లీడ్ చేయడం జరుగుతుంది. ఉత్తమ పౌరులుగా కూడా ఈ సమాజానికి ఈ సైనిక్ పాఠశాలలు అందిస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండు సైనిక్ స్కూలు ఉండేవి.అందులో ఆంధ్రప్రదేశ్ లోని కోరుకొండ సైనిక్ స్కూల్, కలికిరి సైనిక్ స్కూల్. ఈ రెండు స్కూళ్లలో హోం స్టేట్ కింద తెలంగాణ విద్యార్థులకు కూడా అవకాశాలు ఉండేవి. కానీ ఈ సంవత్సరం నుండి ఈ రెండు సైనిక్ స్కూల్లో తెలంగాణ విద్యార్థులకు హోం స్టేట్ ను ఎత్తివేయడం జరిగింది. తద్వారా తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం జరిగింది. ఇట్టి విషయంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు కూడా చేపట్టలేదు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం మరియు సైనిక్ స్కూల్ వాళ్లు కూడా తెలంగాణ విద్యార్థుల గురించి ఆలోచించలేదు. పట్టించుకోలేదు. ఇది విద్యార్థులకు నష్టం జరిగిందని, చెప్పవచ్చు. ఎంట్రన్స్ రాసే టైంలో తెలంగాణ విద్యార్థులు లోకల్ కేటగిరి అర్హులైన దరఖాస్తులు తీసుకొని, ఫలితాలు వచ్చేసరికి లోకల్ కోట లేదు తెలంగాణ విద్యార్థులకు అని చెప్పడం ఉద్దేశపూర్వకంగా అన్యాయం చేయడమే అవుతుంది. అంతేకాకుండా ఈ విద్యా సంవత్సరం నుండి రక్షణ శాఖ సైనిక్ స్కూల్ సొసైటీ నుండి పెరిగిన జనాభా,సైన్యం అవసరాల దృష్ట్యా దేశం యొక్క భద్రత దృశ



విశ్లేషణ : కూనూరు శ్రీనివాస్ గౌడ్.


నూతన సైనిక్ స్కూల్ సొసైటీ పాలసీని తయారుచేసి పబ్లిక్ అండ్ ప్రైవేట్ సెక్టార్లో సైనిక్ స్కూల్ ను మంజూరు చేయడం జరిగింది. ఇందులో కూడా తీవ్ర అన్యాయం జరిగిందని, చెప్పవచ్చు. 41 సైనిక్ స్కూలు అనుమతులు పొందితే ఈ సెక్టర్ లో కూడా తెలంగాణ రాష్ట్రానికి ఒక్క స్కూలు కూడా మంజూరు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వ వివక్ష తెలంగాణ రాష్ట్రం పట్ల సూ స్పష్టంగా అర్థమవుతుంది. ఎందుకంటే ఒక్క సైనిక్ స్కూల్ కూడా లేని తెలంగాణ రాష్ట్రానికి పబ్లిక్ ప్రైవేట్ సెక్టార్ లో ఉన్న ఒక స్కూలు కూడా మంజూరు చేయకపోవడం కడు శోచనీయం. 100 సైనిక్ స్కూల్లో ఏర్పాటు చేయాలన్నటువంటి లక్ష్యంతో ముందుకు వెళ్తున్న సైనిక్ స్కూల్ సొసైటీ రక్షణ శాఖ ఇకముందు అయినా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న జనాభా మరియు విద్యార్థులను భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వచ్చే విద్యా సంవత్సరానికి అయినా సైనిక్ స్కూల్ లను మంజూరు చేసి తెలంగాణ విద్యార్థులకు త్రివిధ దళాలలో సేవ చేసే అవకాశం కల్పించాలని, బావి భారత పౌరులుగా త్రివిధ దళాల సేవ చేసి దేశం యొక్క రుణాన్ని తీర్చుకునే అవకాశం ఈ ప్రాంత విద్యార్థులకు ఇవ్వాలని సమాజం విద్యార్థి యువలోకం గొంతెత్తి కోరుతుంది. లేని పక్షంలో యావత్ యువత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భరతం పట్టి సాధించుకుంటాయి. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం వరంగల్ జిల్లాలో పరిశీలనలో ఉన్న సైనిక్ స్కూల్ లకు బాలిక వసతులు స్థలం ఇతర సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న ఈ ప్రభుత్వం స్పందించకపోవడం ప్రయత్నం చేసుకోవడం ముమ్మాటికి రాష్ట్ర ప్రభుత్వం తప్పు అవుతుంది. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులుగా పార్లమెంట్ సభ్యులు ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ ఒక సైనిక్ స్కూల్ సాధించుకోకపోవడం వారి అసమర్థతే అవుతుంది. రాష్ట్ర అభివృద్ధి కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ కలుస్తానని బీరాలు పలుకుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక్కసారి కూడా సైనిక్ స్కూల్ గురించి చిన్న వినతిపత్రం సమర్పించకపోవడం కూడా ఒక సైనిక్ స్కూల్ కూడా సాధించకపోవడం ఆయన అసమర్థత అవుతుంది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అన్న ముఖ్యమంత్రి సైనిక్ స్కూల్ సాధించాలని విద్యార్థుల లోకం వేడుకుంటుంది. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఈ విషయంలో ప్రయత్నించకపోవడం కూడా వారిది అసమర్థతే.ఎంతో సఖ్యతగా కేంద్రంతో ఉంటున్న అని భావిస్తున్న ముఖ్యమంత్రి వెంటనే రక్షణ శాఖ మంత్రి సైనిక్ స్కూల్ సొసైటీ తో సంప్రదింపులు జరిపి తెలంగాణ రాష్ట్రంలో సైనిక్ స్కూల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఎందుకంటే విద్య అంటే కేవలం నారాయణ శ్రీ చైతన్య కళాశాలలో చదవడం కాదు, బీటెక్ ఎంబిబిఎస్ చదవడం కాదు, ఉద్యోగం అంటే సాఫ్ట్ వేరే కాదని తెలంగాణ విద్యార్థులు యువత సైనిక పాఠశాలలో చదివి సాహస కృత్యాలు, దేశ భద్రత లో కూడా మన వంతు పాత్ర పోషించడం అవుతుందని , యుద్ధ సమయాలలో మన రాష్ట్రం యొక్క దమ్ము ధైర్యం శక్తియుక్తులను కూడా ప్రదర్శించాల్సిన అవసరం ఉంటుంది. త్రివిధ దళాలులో ఆఫీసర్ క్యాడర్ సేవలు అందించి తెలంగాణ రాష్ట్రం యొక్క గొప్పతనాన్ని పోరాటపటి మను యావత్ దేశానికి చాటి చెప్పడానికి ఈ పాఠశాలలు,వేదికలవుతాయని యావత్ సమాజం గమనించాలి.

# మన 'బ్రహ్మోస్' క్షిపణికి పాక్ ప్రధాని గొప్ప ప్రచారకర్త అయ్యారు: అన్నామలై

- రక్షణ తయారీలో భారత్ ప్రపంచ శక్తిగా ఎదుగుతోందన్న అన్నామలై
- బ్రహ్మోస్ క్షిపణి గురించి పాక్ ప్రధాని రోజూ ప్రచారం చేస్తున్నారని చమత్కారం
- 'ఆపరేషన్ సింధూర్' తర్వాత బ్రహ్మోస్ కొనుగోలుకు 16 దేశాల ఆసక్తి
- 2024-25లో దేశ రక్షణ ఉత్పత్తి రూ.1.46 లక్షల కోట్లకు చేరిందని వెల్లడి
- ఆయుధాల కన్నా భారత నాగరికతా ఐక్యతే గొప్ప బలమని ఉద్ఘాటన

**హైదరాబాద్ వెలుతురు జూన్ 01:**

రక్షణ పరికరాల తయారీలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా గణనీయమైన పురోగతి సాధిస్తోందని, దేశ నాగరికతా విలువలదే అసలైన బలమని బీజేపీ యువనేత, తమిళనాడు బీజేపీ మాజీ చీఫ్ కె. అన్నామలై అన్నారు. నేడు ఢిల్లీలో జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, భారత రక్షణ సాంకేతిక పరిజ్ఞానంపై, ముఖ్యంగా బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణిపై అంతర్జాతీయంగా ఆసక్తి విపరీతంగా పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను ఉద్దేశిస్తూ అన్నామలై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రతిరోజూ బ్రహ్మోస్ క్షిపణికి పాకిస్థాన్ ప్రధానమంత్రే గొప్ప ప్రచారకర్తగా వ్యవహరిస్తున్నారు. ఆయన దాదాపు మన రాయబారిగా మారిపోయారు," అని అన్నామలై అనడంతో సభలో చప్పట్లు మారుమోగాయి. అజర్‌బైజాన్‌లో షెహబాజ్ షరీఫ్ ఇటీవల చేసిన ఒక ప్రకటనను ప్రస్తావిస్తూ, "వారు ప్రార్థనల అనంతరం దాడి చేయాలని ప్రణాళిక వేస్తున్నట్లు తెలిసింది. జేడీ వాన్స్ ప్రస్తావించిన దానికి ఇది కొంత దగ్గరగా ఉంది. కానీ, భారత్ ఒకటి రెండు గంటల ముందే స్పందించి బ్రహ్మోస్ దాడితో వారి విశ్వసనీయతను దెబ్బతీసింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత, సుమారు 16 దేశాలు తమ రక్షణ దళాల కోసం బ్రహ్మోస్ క్షిపణులను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపినట్లు నివేదికలు చెబుతున్నాయి" అని అన్నామలై వివరించారు. రక్షణ రంగంలో స్వావలంబన కోసం మోదీ ప్రభుత్వం చేస్తున్న



కృషిని అన్నామలై ప్రశంసించారు. "చాలా కాలం పాటు మనం పాశ్చాత్య దేశాల సైనిక సాంకేతికత ఎంతో ఉన్నతమైనదని భ్రమపడ్డాం. దాని ఫలితంగా భారత రక్షణ సంస్థలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ నాయకత్వంలో రక్షణ రంగానికి అపూర్వమైన ప్రోత్సాహం లభించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ ఉత్పత్తి రూ.1.46 లక్షల కోట్లకు చేరింది" అని ఆయన తెలిపారు. రక్షణ అంశాల నుంచి దేశ నాగరికతా విలువల వైపు ప్రసంగాన్ని మళ్లిస్తూ, భారతదేశ ఆధ్యాత్మిక భౌగోళికత గురించి అన్నామలై మాట్లాడారు. "మన సంప్రదాయంలో మానవుడికి, విశ్వానికి మధ్య సంబంధాన్ని మనం చూస్తాం. ఏ ఒక్క పవిత్ర స్థలమూ ప్రత్యేక హక్కును చాటుకోకపోవడమే మన నాగరికతా బలం. అందుకే దేశవ్యాప్తంగా 51 శక్తి పీఠాలు, 12 జ్యోతిర్లింగాలు ఉన్నాయి. ప్రతి ప్రాంతం పవిత్రమైనదే, ప్రతి స్థలం విశిష్టమైనదే" అని ఆయన అన్నారు. చివరగా, "డ్రోన్లు, సైన్యాలు, శక్తివంతమైన ఆయుధాలతో కాపలా కాస్తున్న మన సరిహద్దుల కంటే కూడా, మన సంస్కృతి, ఆధ్యాత్మికత ద్వారా పెనవేసుకున్న ఈ నాగరికతా ఐక్యతే భారతదేశానికి అతిపెద్ద బలం" అని అన్నామలై వివరించారు.





# ఎంతో తెలివిగా... రష్యాపై డ్రోన్ దాడులు చేసిన ఉక్రెయిన్!

- **రష్యాలోని వ్యూహాత్మక స్థావరాలే లక్ష్యంగా ఉక్రెయిన్ భారీ డ్రోన్ దాడులు**
- **ఏడాదిన్నర పాటు ప్రణాళిక... 'ఆపరేషన్ స్పైడర్ వెబ్' పేరుతో రహస్య కార్యాచరణ**
- **చెక్క క్యాబిన్లలో డ్రోన్లు దాచి, ట్రక్కుల ద్వారా రష్యాలోకి తరలించి ప్రయోగం**
- **రష్యా వ్యూహాత్మక బాంబర్ విమానాలు ధ్వంసమయ్యాయని ఉక్రెయిన్ వెల్లడి**
- **2 బిలియన్ డాలర్లకు పైగా నష్టం వాటిల్లిందని అంచనా,**
- **ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యక్తిగత పర్యవేక్షణలో ఈ ఆపరేషన్**

**హైదరాబాద్ వెలుతురు జూన్ 01:** రష్యాలోని వ్యూహాత్మక వైమానిక స్థావరాలపై ఉక్రెయిన్ అత్యంత పకడ్బందీగా, భారీ స్థాయిలో డ్రోన్లతో దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఏడాదిన్నర పాటు రహస్యంగా ప్రణాళిక రచించి, 'ఆపరేషన్ స్పైడర్ వెబ్' పేరుతో ఈ కార్యాచరణను అమలు చేసినట్లు సమాచారం. ఈ దాడుల్లో రష్యాకు చెందిన కీలకమైన బాంబర్ విమానాలు ధ్వంసమైనట్లు ఉక్రెయిన్ ప్రకటించగా, రష్యా మాత్రం దాడులను తిప్పికొట్టామని, స్వల్ప నష్టమే వాటిల్లిందని పేర్కొంది.

ఆపరేషన్ స్పైడర్ వెబ్ వివరాలు
ఉక్రెయిన్ రహస్య సంస్థ ఎస్‌బీయూ ఈ 'ఆపరేషన్ స్పైడర్ వెబ్'ను అత్యంత చాకచక్యంగా నిర్వహించినట్లు బీబీసీ కథనం వెల్లడించింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ ఈ ఆపరేషన్‌ను వ్యక్తిగతంగా పర్యవేక్షించారని ఎస్‌బీయూ వర్గాలు తెలిపినట్లు ఆ కథనంలో పేర్కొన్నారు. ముందుగా ఎఫ్‌పీవీ డ్రోన్లను రష్యా భూభాగంలోకి రహస్యంగా తరలించి, ఆ తర్వాత చెక్కతో చేసిన కదిలే క్యాబిన్లను కూడా



రష్యాలోకి చేరవేశారు.
ఈ క్యాబిన్లను ట్రక్కులపై అమర్చి, వాటి పైకప్పుల కింద డ్రోన్లను దాచిపెట్టారు. దాడి సమయంలో, నిర్దేశిత సిగ్నల్ అందిన వెంటనే ఈ క్యాబిన్ల పైకప్పులు రిమోట్ కంట్రోల్ ద్వారా తెరుచుకున్నాయి. దీంతో డజన్ల కొద్దీ డ్రోన్లు నేరుగా ట్రక్కుల పైనుంచే గాల్లోకి లేచి, సమీపంలోని రష్యా వైమానిక స్థావరాలపై విరుచుకుపడ్డాయని భద్రతా నిపుణురాలు మరియా అవదీవా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలిపారు. "ఇలాంటి ఆపరేషన్ మునుపెన్నడూ జరగలేదు. రష్యా ఇకపై ఈ బాంబర్లను తయారు చేయలేదు, ఇది వారికి భారీ నష్టం" అని ఆమె వ్యాఖ్యానించారు.

ఉక్రెయిన్ వాదనలు, నష్టం అంచనాలు
"రష్యాలో శత్రువుల వ్యూహాత్మక బాంబర్లు పెద్దఎత్తున తగలబడుతున్నాయి" అని ఉక్రెయిన్ రహస్య సంస్థ ఎస్‌బీయూ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. శత్రు బాంబర్ విమానాలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా ఈ భారీ ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. ఈ దాడుల ద్వారా రష్యాకు 2 బిలియన్ డాలర్లకు పైగా నష్టం వాటిల్లిందని ఉక్రెయిన్ అంచనా వేస్తోంది. ఉత్తరాన మర్మాన్స్క్ నుంచి తూర్పున సైబీరియా వరకు, మధ్య రష్యాలోని ఇవనోవో, రియాజాన్ ప్రాంతాలతో పాటు తూర్పున అముర్ రీజియన్‌లోని వైమానిక క్షేత్రాలను లక్ష్యంగా చేసుకున్నట్లు సమాచారం. ఈ దాడుల్లో టీయూ-95 వ్యూహాత్మక బాంబర్లు, టీయూ-22ఎం3 సూపర్ సోనిక్ సుదూర బాంబర్లు, ఏ-50 ముందస్తు హెచ్చరిక మరియు నియంత్రణ విమానాలు వంటి కీలక వైమానిక ఆస్తులు దెబ్బతిన్నాయని ఉక్రెయిన్ వర్గాలు చెబుతున్నాయి.

రష్యా ప్రతిస్పందన
మరోవైపు, తమ వైమానిక స్థావరాలపై దాడులు జరిగిన విషయాన్ని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ధృవీకరించింది. మర్మాన్స్క్, ఇవనోవో, రియాజాన్, ఇర్కుట్స్క్, అముర్ ప్రాంతాల్లోని వైమానిక క్షేత్రాలు లక్ష్యంగా దాడులు జరిగాయని, అయితే వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టామని తెలిపింది. ఈ ఘటనలో విమానాలకు కొంత "భౌతిక నష్టం" వాటిల్లిందని అంగీకరించినప్పటికీ, నష్టం వివరాలను వెల్లడించలేదు.
ఈ దాడుల ఘటన ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచే ఆస్కారం ఉంది. ఉక్రెయిన్ చేపట్టిన ఈ సాహసోపేతమైన, వినూత్న దాడి వ్యూహం సైనిక నిపుణులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.









